క్లుప్తంగా

వేళకు బస్సులు నడపాలి

మదనపల్లె సిటీ: సమయపాలన ప్రకారం బస్సులు నడపాలని ఆర్టీసీ-1 డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక డిపో కార్యాలయంలో బి.కొత్తకోట, ములకలచెరువు రూట్లలోని బస్సు డ్రైవర్లు, కండక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నిర్దేశించిన సమయాలు పాటించడం లేదని ఫిర్యాదులు వచ్చాయన్నారు. మరో సారి ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవన్నారు. ఆదాయం పెంచాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ గీత పాల్గొన్నారు.

పది లీటర్ల సారా స్వాధీనం

పీలేరురూరల్ : పది లీటర్ల సారాతో పాటు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు సెబ్ సీఐ వై. గురుప్రసాద్ తెలిపారు. వివరాలిలావున్నాయి. బుధవారం అందిన సమాచారం మేరకు మండలంలోని రేగళ్లు పంచాయతీ బోయపల్లె క్రాస్‌వద్ద దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా బోయపల్లెకు చెందిన శివ, రేగళ్లుకు చెందిన రాధిక నుంచి సారా స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో ఎస్ఐ లక్ష్మీనరసయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రమద్దివారిపల్లెలో ..

కురబలకోట: మండలంలోని ఎర్రమద్దివారిపల్లె వద్ద ఐడీ మద్యాన్ని తరలిస్తున్న ఆర్.భూదేవి (57), ఎస్. ఉమేష్ (27)ను అరెస్టు చేసినట్లు మదనపల్లె ఎస్ఈబీ డీటీఎఫ్ ఎస్ఐ వై.బాబు బుధవారం తెలిపారు. రెండు ప్లాస్టిక్ క్యాన్లలో 40 లీటర్ల ఐడి మద్యాన్ని తరలిస్తుండగా నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు. కేసును మదనపల్లె ఎస్ఈబీ స్టేషన్‌కు అప్పగించినట్లు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

మదనపల్లె సిటీ: సీనియర్ సిటిజెన్స్ సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్.మునిగోపాలకృష్ణ బుధవారం అనకాపల్లిలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఏ.పి రాష్ట్ర అధ్యక్షులు నారాయణమూర్తికి వినతిపత్రం అందజేశారు. జిల్లాలో తల్లిదండ్రులను బిడ్డలు సరిగా చూడలేదని దీనిపై ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వృద్ధులపై దాడులు అరికట్టాలని దీనిపై ప్రత్యేకంగా పోలీసుశాఖ చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైల్వే టిక్కెట్టుపై రాయితీ, బ్యాంకుల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు వంటి తెలియజేశారు.

అంగన్వాడీ నాడు-నేడు పనులపై శిక్షణ

కలికిరి: వాల్మీకిపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాగీ కేంద్రాల్లో జరుగనున్న నాడు-నేడు ఫేస్ రిపేరీ వర్క్స్‌పై అంగన్వాడీలకు కలికిరి ఇందిరమ్మకాలనిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నోడల్ అధికారి నాగరాజ, సీడీపీఓ భారతి మాట్లాడుతూ అంగన్‌వాడీ అభివృద్ధి కమిటీలు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో నాడు-నేడు రిపేరీ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.


కులగణన సర్వేపై శిక్షణ



శిక్షణ ఇస్తున్న డీఎల్‌పీఓ లక్ష్మీపతి

వాల్మీకిపురం: ఈ నెల 27వ తేది నుంచి జరగనున్న కుల గణన సర్వేను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని మదనపల్లి డివిజన్ అభివృద్ధి అధికారి లక్ష్మీపతి తెలిపారు. బుధవారం స్థానిక ఎంపిడివో కార్యాలయ సమావేశ భవనంలో అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్ లాగిన్‌లో కుల గణన వివరాలను నమోదు చేసి సచివాలయ ఉద్యోగులు పరిశీలించి, గృహస్తుల వద్ద బయోమెట్రిక్ వేయించి, సచివాలయ ఉద్యోగి బయోమెట్రిక్ వేసి సర్వేని పూర్తి చేయాలన్నారు. ప్రతి ఇంట్లో ఉన్న వారి వివరాలు, వారి జీవనోపాధి, కులం, సబ్ కులం, మతం అన్ని నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఫిరోజ్ ఖాన్, ఎంపిడివో భానుప్రకాష్, షబ్బీర్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు కస్తూర్బా బాలికలు



జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన బాలికలు

ములకలచెరువు: స్థానిక కస్తూర్బా బాలికా విద్యాలయానికి చెందిన బాలికలు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై నట్లు రాష్ట్ర టెన్నీస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్‌డీ ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వర్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శిల్ప, పీఈటీ రేష్మా బుధవారం మాట్లాడుతూ ఈ ఏడాది ఫిబ్రవరిలో అనంతపురం జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-19 టెన్నీస్ బాల్ క్రికెట్ పోటీల్లో తమ విద్యార్థులు పాల్గొన్నారన్నారు. పోటీల్లో బాలికలు రమ్య, వనిత, స్ఫూర్తి, రేఖా, వైశాలిలు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై నట్లు పేర్కొన్నారు. సదరు బాలికలు ఈ నెల 26న జమ్మూ కశ్మీర్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు.

నవరత్న పథకాలతో నవశకానికి నాంది

వాల్మీకిపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్న పథకాలు అమలు చేస్తూ నవశకానికి నాంది పలికారని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షులు నీళ్లభాస్కర్ అన్నారు. బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నగిరిమడుగులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాల కంటే మిన్నగా నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికు దక్కుతుందన్నారు. ఈ నాలుగున్నరేళ్ల కనిపించని ప్రతిపక్ష నేతలు ప్రస్తుతం ప్రజల మధ్యకు వస్తున్నారని, వారితో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించి, కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రజని, జయచంద్రారెడ్డి, ఎంపిటిసి రెడ్డెప్ప, నాయకులు రెడ్డెప్ప రెడ్డి, సురేంద్రా రెడ్డి, క్రిష్టారెడ్డి, రాయుడు, ఆనంద, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలతీతంగా సంక్షేమ పథకాలు

కలికిరి: రాజకీయాలతీతంగా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ లబ్ధి చేకూరుస్తున్న ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికి దక్కుతుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని పారపట్ల గ్రామ సచివాలయంలో బుధవారం మధ్యాహ్నం ఏపీ వై నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతోందని, సంక్షేమ పాలనతో సీఎం ఆదర్శవంతంగా నిలుస్తున్నారని కొనియాడారు. జగన్ మోహన్‌రెడ్డిని ప్రజలు వచ్చే ఎన్నికలలో మళ్ళీ ఆశీర్వదించాలని ఆయన కోరారు. అనంతరం సంక్షేమ పథకాల డాష్ బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ రెడ్డెప్ప, సర్పంచ్ అరుణకుమారి, నాయకులు వేణుగోపాల్, ఓబుల్‌రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పాలన

పెద్దతిప్పసముద్రం: వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మాత్రమే రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు తీస్తోందని జేసీఎస్ మండల కన్వీనర్ డ్రిప్ రమణ, వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యుడు కుమార్‌రెడ్డి అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని కాట్నగల్లులో సర్పంచ్‌లు అనసూయమ్మ, గిరీష్, ఎంపీటీసీ వెంకటరవనమ్మ, సందీప్‌రెడ్డి, ఉత్తన్న, ఎంపీడీవో గిరిధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్ధే లక్ష్యంగా జగనన్న పాలన సాగిస్తున్నారన్నారు. దేశంలోనే కుల,మతాలు, పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు.

పెద్దమండ్యంలో వై నీడ్స్ జగన్

పెద్దమండ్యం: పెద్దమండ్యంలో సర్పంచ్ సోదనపల్లె బాషా ఆధ్వర్యంలో వై నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం వద్ద వైఎస్సార్‌సీపీ జెండాను, అలాగే సచివాలయం పరిధిలోని కుటుంబాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా లబ్ధిపొందిన వివరాల డిజిటల్ బోర్డ్‌ను ఎండీసీ అధ్యక్షుడు గుర్రం రమేష్ ఆవిష్కరించారు.





కలికిరి : చీకటిపల్లిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు, గుర్రంకొండ : నడికంద్రిగలో జగనన్న కిట్లను పంపిణీ చేస్తున్న నాయకులు

సచివాలయ పరిధిలోని కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా పొందిన లబ్ధిని ఆయన వివరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పీరమ్మ, ఈవోపీఆర్‌డి జనార్దన్, కో ఆప్షన్ మెంబర్ ఖాదర్‌వలీ, మండల పార్టీ కన్వీనర్ చాంద్‌బాషా, జెఎస్‌వి కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, నాయకులు షబ్బీర్, కేశవ, వలంటీర్‌లు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే బలహీనవర్గాల అభివృద్ధి

తంబళ్లపల్లె: రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధితో పాటు బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని, ఆయనను మరో మారు ఆశీర్వదించాలని మండల అభివృద్ధికమిటీ చైర్మన్ నారాయణరెడ్డి కోరారు. బుధవారం కోటకొండలో సర్పంచు తాళ్ల అరుణ, ఎంపీటీసీ సభ్యురాలు కవితల ఆధ్వర్యంలో «వై ఏపీ నీడ్స్ జగన్» కార్యక్రమం జరిగింది. సచివాలయం వద్ద పార్టీ పతాకాన్ని , సంక్షేమ సమాచారంతో కూడిన బుక్‌లెట్లు, డిజిటల్ బోర్డులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ ఏవో ఆనందకుమార్, నాయకులు పద్మనాభరెడ్డి, చంద్రశేఖర్, మల్లికార్జున, భాస్కర్, సచివాలయ ఉద్యోగులు, గృహసారథులు పాల్గొన్నారు.

జగనన్నను నిండు మనస్సుతో ఆశీర్వదించాలి

కేవీపల్లె : నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి నిండు మనస్సుతో ప్రజలు ఆశీర్వదించాలని ఎంపీపీ ఈశ్వరమ్మ, జెడ్పీటీసీ గజ్జెల శృతి అన్నారు. బుధవారం మండలంలోని గర్నిమిట్టలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద ప్రభుత్వ అభివృద్ధి పథకాలు బోర్డు ఏర్పాటు చేశారు. ప్రజలు గత ప్రభుత్వానికి, జగనన్న ప్రభుత్వానికి వ్యత్యాసం గమనించి మరోసారి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెంకటమణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ యల్లయ్య, నాయకులు గజ్జెల శీనరెడ్డి, పొత్తపు సతీష్‌రెడ్డి, హరిబాబు, రామకొండారెడ్డి, వేణుగోపాల్, మోహన్‌రెడ్డి, దాబాబాబు తదితరులు పాల్గొన్నారు.







వాల్మీకిపురం: పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు, పెద్దతిప్పసముద్రం: కాట్నగల్లు సచివాలయం వద్ద.., రామసముద్రం: వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరణ

జగనన్న పాలనలోనే సంక్షేమం

గుర్రంకొండ: జగనన్న పాలనలోనే రాష్ట్రంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని జెడ్పీటీసీ సఫ్రీన్ ముక్తియార్ అన్నారు. బుధవారం మండలంలోని నడిమికండ్రిగలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలంటే అన్న కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సచివాలయం దగ్గర సచివాలయం పరిధిలో ప్రభుత్వం ఇప్పటి వరకు వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా ఎంత మేరకు నిధులు ఇచ్చిందో డిజిటల్ బ్యానర్ ద్వారా ప్రదర్శించారు. సచివాలయం దగ్గర వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ పథకాల ద్వారా ఆయా పంచాయతీ పరిధిలోని ప్రజలకు ఎంతమేరకు నిధులు ఇచ్చారో చదివి వినిపించారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ నడిమికండ్రిగ సచివాలయం పరిధిలో ఉన్న 1024 కుటుంబాలకు రూ. 23,05,38,958 ను ప్రభుత్వ పథకాల రూపంలో ప్రజలకు నేరుగా అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మండల ఆర్బీకే చైర్మన్ జయచంద్రారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ నాగేంద్ర, మండల ప్రత్యేక ఆహ్వానితులు అప్పల్ల, ఎంపీటీసీ బాబయ్య, సుధీర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నందినీ పాల్గొన్నారు.

పథకాలు కొనసాగాలంటే జగనన్న సీఎం కావాలి

రామసముద్రం: పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని ఎంపీపీ కుసుమకుమారి, వైస్‌ఎంపీపీ రమణారెడ్డి,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరు కృష్టారెడ్డి, కన్వీనర్ నంద, సింగిల్‌విండో చైర్మన్ కేశవరెడ్డిలు తెలిపారు. బుధవారం చొక్కాండ్లపల్లిలో సర్పంచ్ రుక్మిణమ్మ అధ్యక్షతన ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కులమతాలు, పార్టీలకతీతంగా ప్రజలందరికి గడప వద్దకే సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు.అభివృద్ధి చేసింటేనే ఓట్లు వేయాలని కోరారు. పంచాయతీకి జగనన్న ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు రూ.18 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. అనంతరం పథకాల బోర్డును ప్రారంభించి , వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు గెవన్న, దొడ్డిపల్లి ఆనంద, ఉదయ్‌శంకర్‌రెడ్డి, మస్తాన్, కృష్ణప్ప, రెడ్డిశేఖర్, ఈశ్వర్‌రెడ్డి, బాలాజి, రెడ్డివీరేగౌడు, కేశవ, ఈవోపీఆర్డీ సుధాకర్ , డీటీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యమే ప్రధాన ధ్యేయం

మదనపల్లె : మహిళల ఆరోగ్యమే ప్రధాన ధ్యేయంగా, శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్)తిరుపతి ఆధ్వర్యంలో కేన్సర్‌వ్యాధి నిర్ధారణ కోసం మహిళా వైద్యసిబ్బందితో ఉచితంగా నిర్వహిస్తున్న పింక్ బస్ క్యాంపు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. బుధవారం పట్టణంలోని నక్కలదిన్నెలో సత్సంగ్ ఫౌండేషన్‌కు చెందిన స్వాస్థ్య హాస్పిటల్‌లో మహిళల కోసం 148వ పింక్ బస్ క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్సంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీఎం(ముంతాజ్‌అలీ)తో కలిసి ఎమ్మెల్యే నవాజ్‌బాషా పింక్ బస్సు సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మదనపల్లె పేరును విశ్వవ్యాప్తం చేస్తున్న శ్రీ ఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాస్థ్య హాస్పిటల్‌లో మహిళలకు ఉచితంగా కేన్సర్ నిర్ధారణ పరీక్షలకు వైద్యశిబిరం(పింక్‌బస్) నిర్వహించడం అభినందనీయమన్నారు. పేదలు, మధ్యతరగతి వర్గాల ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు అత్యున్నత ప్రమాణాలతో పట్టణానికే తలమానికంగా ఆస్పత్రిని నిర్మించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తిరుమల, తిరుపతి దేవస్థానాలకు చెందిన స్విమ్స్ సంస్థ మహిళలకు అందిస్తున్న సేవలు అమూల్యమైనవన్నారు. స్క్రీనింగ్‌లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుని వైద్యసలహాలు పొందిన మహిళలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. శ్రీ ఎం మాట్లాడుతూ... మహిళల ఆరోగ్యం కోసం స్విమ్స్ పింక్ బస్సు సేవలను స్వాస్థ ఆస్పత్రిలో నిర్వహించినందుకు స్విమ్స్ డైరెక్టర్, వైస్‌చాన్సలర్ డాక్టర్. ఆర్.వి.కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కేన్సర్ వ్యాధిని మొదటిదశలో గుర్తించడం ద్వారా నివారణ సాధ్యమన్నారు. స్విమ్స్ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్.రామ్ మాట్లాడుతూ.. అన్ని రకాల క్యాన్సర్లకు మెడికల్, సర్జికల్, రేడియేషన్, అంకాలజీ విభాగాలతో రాష్ట్రంలోనే గుర్తింపు పొందిన హాస్పిటల్‌గా స్విమ్స్ వైద్యసేవలు అందిస్తోందన్నారు. మహిళలకు మొబైల్ మోమోగ్రఫీ, గర్భాశయ ముఖద్వారపరీక్షలు, పాప్‌స్మియర్, నోటిపరీక్షలు, బ్రెస్ట్ అల్ట్రాసౌండ్ అత్యాధునిక వ్యాధి నిర్ధారిత పరికరాల ద్వారా బ్రెస్ట్, ఓరల్ క్యావిటీ, గర్భాశయపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో న్యూరోసర్జన్ డాక్టర్.వెంకటరమణ, ప్రియంవద, డాక్టర్.ఈశ్వర్‌రెడ్డి, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజన్ చైర్‌పర్సన్ పి.ఎం.రాజశేఖర్‌రెడ్డి, వైద్యులు మహీజ, శ్రీనిధి, రమ్య, సాయి, దివ్యతుల్యసియని, చందుప్రియ, మధుబాబు, శ్వేత, వి.రాజశేఖర్, పద్మజ, నాగభూషణమ్మ పాల్గొన్నారు.



పింక్ బస్సు సేవలను ప్రారంభిస్తున్న పద్మభూషణ్ శ్రీఎం, ఎమ్మెల్యే నవాజ్‌బాషా

సమష్టి కృషితో మండలాభివృద్ధి

కలికిరి: సమష్టి కృషితోనే మండలాభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ నూర్జహాన్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి పనులకు ప్రాధానమివ్వాలని, సమస్యలను సమావేశం దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం శాఖల వారిగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టబోయే అభివృద్ధి పనులపై నివేదికలను అధికారులు తెలిపారు. పశువైద్యాధికారి గిరినాధరెడ్డి మాట్లాడుతూ పీఎంఈజీపీ పథకంలో భాగంగా పశువులు, గొర్రెలు పెంపకానికి బ్యాంకు లింకేజీ రాయితీ రుణాలు తీసుకోవచ్చని తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నవరత్నాలు-పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా ఇండ్లు కట్టుకున్న లబ్ధిదారులకు ఉచిత విద్యుత్ మీటర్లు ఇస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ముజీబుర్‌రెహమాన్ తెలిపారు. మండలంలో నాలుగు నూతనంగా జగనన్న కాలని లేఔట్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు హౌసింగ్ ఇన్‌చార్జ్ ఏఈ వెంకటేష్ తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, పీఏసీఎస్ చైర్మెన్ శ్రీకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీకాంత్, ఎంఈఓ కరీముల్లా, మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ నూర్జహాన్

సంక్షేమ పథకాలతో జీవనప్రమాణాలు మెరుగు

మదనపల్లె : రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజల జీవనప్రమాణాలు మెరుగయ్యాయని ఎమ్మెల్యే నవాజ్ బాషా అన్నారు. మండలంలోని పోతబోలు పంచాయతీలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. సర్పంచ్ ఈశ్వరయ్య, జేసీఎస్ కన్వీనర్ పోతబోలు నాగరాజ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే నాలుగన్నరేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. ఈ క్రమంలో పలువురు ఆయన దృష్టికి తీసుకువచ్చిన చిన్న చిన్న సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తున్నారన్నారు. తన పాదయాత్రలో తెలుసుకున్న ప్రజల కష్టాలు తీరేలా ఎన్నికల మేనిఫెస్టోలో హామీలను పొందుపరిచి, వాటిని ఒకొక్కటిగా నెరవేరుస్తూ వచ్చారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలను 99శాతానికి పైగా నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల వద్దకే ప్రభుత్వ పథకాలు అందిస్తున్నారన్నారు. ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న మంచిని చూసి, ఓర్వలేకనే ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయన్నారు. గతంలో వారు ప్రజలకు మంచి చేయకపోగా, నేడు జగనన్న చేస్తుంటే ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అయితే చంద్రబాబు, పవన్‌కల్యాణ్ మాయమాటలు ప్రజలు నమ్మడం లేదన్నారు. ఎక్కడికి వెళ్లినా జగనన్నే మళ్లీ సీఎంగా కావాలని కోరుకుంటున్నారన్నారు. మరోసారి టీడీపీ ఓటమి ఖాయమని, వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీదే ఘనవిజయన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటేష్, వైఎస్సార్ సీపీ నాయకులు రత్నమయ్య, కృష్ణప్ప, లక్ష్మీపతి, కరీముల్లా, రమణనాయుడు, మస్తాన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

వాల్మీకిపురం: స్థానిక హజరత్ ఖాజా పీర్ మస్తాన్ వలి దర్గాలో గరీబ్ నవాజ్ పేరిట నిర్వహించిన చెట్టి ఫాతెహార కార్యక్రమం నిర్వహించారు. బుధవారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ఆఘా మొహియుద్దీన్ పాల్గొని, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వమతాల్లో అన్నదానం అనేది ప్రాధాన్యత సంతరించుకుందని, గుడి అయినా, దర్గా అయినా, చర్చి అయినా, సందర్భోచితంగా అన్నదానాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం దర్గాలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో అజీమ్ సాహెబ్, సందాని బాషా, ఖాజాపీర్, తాహీర్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకిపురానికి అయోధ్య అక్షింతలు

వాల్మీకిపురం: అయోధ్య శ్రీరామ పూజిత అక్షింతలు బుధవారం వాల్మీకిపురానికి చేరుకున్నాయి. సాయంత్రం స్థానిక రైల్వేస్టేషన్ నుండి కొత్తపేట వీధి, గాంధీ బస్టాండ్ మీదుగా నాలుగుమాఢ వీధుల్లో ఊరేగింపు నిర్వహించి, ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయంలో వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అలాగే సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ పట్టాభిరామాలయం నుంచి నగర సంకీర్తన నిర్వహించి, హిందూ ధార్మిక సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు, శంకర, రమణమ్మ, చంద్ర, వెంకట్రమణ, జయంతి, రమసమ్మ, వేణు, వెంగల్ రెడ్డి, శ్రీనివాసులు, సోమేశ్వర్ పాల్గొన్నారు.

కురబలకోట: మండలంలోని అంగళ్లు రామాలయానికి బుధవారం శ్రీరామ అయోధ్యఅక్షింతలు చేరుకున్నాయి. రామభక్తులు వాటిని స్వీకరించారు. డిసెంబరు 4, 8,15 న మండలంలోని అన్ని గ్రామాలకు చేర్చడం జరుగుతుందన్నారు. జనవరి ఒకటి నుండి 15వరకు గడప గడపకు ఈ అక్షింతలు అందజేస్తారన్నారు.

ఘనంగా ఆలయ జీర్ణోధరణ పూజలు

రామసముద్రం: మండంలోని మూగవాడి పంచాయతీ గుండ్లపల్లి గ్రామంలో సీతారామ లక్ష్మణ శ్రీఆంజనేయస్వామి ఆలయం జీర్ణోద్ధరణ స్థిరబింబ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా బుధవారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతసేవ, వేదపారాయణ, గణపతిపూజ, పుణ్యాహవాచనం, యాగశాల, ద్వారతోరణ, వాస్తుకళశ, మండలారాధన, వాస్తుహోమం, శాంతిహోమం, ప్రధాన కళశారాధన, విమానగోపుర, యాగశాల, అగ్నిప్రతిష్ఠ, పంచసూక్త హోమం నిర్వహించారు. ప్రధాన శ్రీరామతారకహోమం, అష్టోత్తరసేవ, నైవేద్యబలిహరణ, విమనగోపురప్రతిష్ఠ, పూర్ణాహుతి, మహామంగళహారతి,తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు. వేదపండితులచే వేదమంత్రోచ్చరణతో కళశారాదన చేశారు.

తారురోడ్డుకు నిధులు

పెద్దతిప్పసముద్రం: మండలంలోని కందుకూరు సమీపంలోని జింకలమిట్ట నుంచి చెట్లవాండ్లపల్లి వరకు కొత్తగా తారు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు ఆర్అండ్‌బీ జేఈ శ్రీనివాసులయ్య తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 5.2 కిలోమీటర్ల రోడ్డు పనులకు రూ.కోటి నిధులు మంజూరయ్యాయన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన

పెద్దతిప్పసముద్రం: మండలంలోని టి.సదుం హరిజనవాడకు చెందిన పలువురు దినసరి కూలీలు బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి గడ్డపార, బుట్టలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దినసరి కూలీలు పొట్ట నింపుకునేందుకు సదుం పాపాఘ్ని నదిలోని ఇసుకను ట్రాక్టర్లకు నింపుతుంటే రెవెన్యూ సిబ్బంది కూలీలను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. అయితే అదే నదిలోని ఇసుకను పలువురు జేసీబీలతో ట్రాక్టర్లలో ఇసుక నింపి అక్రమంగా ఇటు ఆంధ్రా, అటు కర్ణాటకకు తరలిస్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు.

వైద్య వృత్తి పవిత్రమైంది

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు : వైద్యవృత్తి పవిత్రమైందని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పీలేరులో రూ. 24 కోట్లతో వంద పడకల ఆస్పత్రి నిర్మాణం పూర్తి కావచ్చిందని తెలిపారు. త్వరలో ప్రారంభం కానుండడంతో పీలేరు ప్రజల స్వప్నం నెరవేరినట్లైందని చెప్పారు. అలాగే కలికిరి, వాల్మీకిపురంలో 50 పడకల ఆస్పత్రి నిర్మాణ పనులు పూర్తి అయినట్లు తెలిపారు. ఆస్పత్రులకు కావాల్సిన ఫర్నీచర్, ప్రహరీ నిర్మాలకు అవసరమైన నిధులుకు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. వంద పడకల ఆస్పత్రి పూర్తైతే పదిహేను మండలాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. వైద్యులు దేవతలతో సమానమని, ఆస్పత్రి దేవాలయంతో సమానమని, అలాంటి వైద్యులు సమయ పాలన పాటించకపోవడం బాధాకరమన్నారు. చిన్న చిన్న కేసులు సైతం పీలేరు నుంచి తిరుపతికి రెఫర్ చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయని, వైద్యులు వెంటనే సరిదిద్దుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి, జెడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, జెడ్పీ కోఆప్టెడ్ సభ్యుడు షఫీ, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మెంబర్లు మహిత, హుమయూన్, డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, హబీబ్‌బాషా, నాగరాజమ్మ, నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ చలపతి, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

ఓటరు జాబితాలో పేరు తనిఖీ చేసుకోండి

మదనపల్లె : ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు విడుదల చేసిన డ్రాఫ్ట్ ముసాయిదా జాబితాలో తమ పేరు ఉందో లేదో ప్రతి ఒక్కరూ తనిఖీ చేసుకోవాలని ఆర్డీఓ ఎం.ఎస్.మురళి కోరారు. బుధవారం సాయంత్రం సబ్‌కలెక్టరేట్‌లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, సెక్టోరియల్ అధికారులతో వేర్వేరుగా సమావేశమయ్యారు. ఆర్డీఓ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటును తనిఖీ చేసుకోవాలన్నారు. ఓటునమోదు, మార్పులు, చేర్పులపై పోలింగ్ కేంద్రాల్లోని బీఎల్ఓలను కలిసి అవసరమైన ఫారంలు సమర్పించి సవరణలు చేసుకోవచ్చన్నారు. మదనపల్లె నియోజకవర్గంలో ఫారం-7 కింద 9,700 మందికి నోటీసులు పంపుతున్నామన్నారు. ఒకే వ్యక్తి నియోజకవర్గంలో రెండుచోట్ల ఓటుహక్కు కలిగి ఉంటే అతడు ఎక్కడ కావాలనుకుంటే అక్కడ మాత్రమే ఓటు ఉంచుకుని, మిగిలినచోట డిలీట్ చేసేందుకు అనుమతి తెలపాలన్నారు. వేరే నియోజకవర్గంలో ఓటుహక్కు కలిగి ఉంటే అక్కడ డిలీట్ చేసేందుకు నోటీసులు అందించడం జరుగుతోందన్నారు. డిసెంబర్ 2, 3 తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో బీఎల్వోలు, బీఎల్ఏలు అందుబాటులో ఉంటారని, ఓటు నమోదు, ఇతరత్రాకు సంబంధించి సవరణలు చేసుకోవచ్చన్నారు. 18-19 సంవత్సరాల వయస్సు కలిగిన యువకులు ఓటుహక్కు నమోదు చేసుకోవాలన్నారు. తహసీల్దార్‌లు మహబూబ్‌చాంద్, సీ.ఆర్.మంజుల, దైవరాజన్, మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ సర్వేయర్ పూర్ణచంద్ర, వైఎస్సార్ సీపీ మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకాచలపతి, ఆప్ కృష్ణమూర్తి, బీజేపీ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీఓ ఎం.ఎస్.మురళి

ఎన్నికల విధులు బాధ్యతగా చేపట్టాలి

పీలేరు : ఎన్నికల విధులు బాధ్యతాయుతంగా చేపట్టాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గోపాలకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సెక్టోరియల్ అధికారులకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్టోరియల్ అధికారికి మూడు నుంచి ఎనిమిది పోలింగ్ కేంద్రాలు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఆ పోలింగ్ స్టేషన్లను పరిశీలించడం, అవసరమైన సదుపాయాలు సమకూర్చుకోవాలన్నారు. నియోజకవర్గంలో 281 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ధనుంజయలు, ఎస్ఐ నరసింహుడు, ఎంఈవో లోకేశ్వర్‌రెడ్డి, ఆరు మండలాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయ సలహామండలి సభ్యుడికి సన్మానం

పీలేరు రూరల్ : ఇటీవల వ్యవసాయ సలహామండలి సభ్యుడిగా నియమితులైన కోనేటి పరుశురాంకు ఘన సన్మానం లభించింది. బుధవారం స్థానిక మార్కెట్ యార్డులో గిరిజనుల ఆత్మీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోన్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కడప గిరిధర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ జయరామచంద్రయ్య, ఏఎంసీ డైరెక్టర్ కాలనీ చిన్న, నాయకులు అక్కులప్ప, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.